# సమవర్తి

వివిన. మూర్తి

మా తాతగారు మంచివారు. గొప్పవారు. మంచివారూ గొప్పవారూ అయిన ఆయన పులినీ మేకనీ ఒకరేవులో నీళ్ళుతాగించేవారుట. ఈ విషయం మా నాన్నగారు తరచుచెప్పేవారు. చెప్తూ మురిసిపోయేవారు. వింటూ నన్నుకూడా మురిసిపొమ్మనేవారు.

పులికీ నాలుగు కాళ్ళే, మేకకీ నాలుగు కాళ్ళే. పులిరక్తమూ ఎరుపే, మేకరక్తమూ ఎరుపే. పులీ గాలిపీల్చే జంతువే. మేకా గాలిపీల్చే జంతువే. పులీనీళ్ళు తాగుతుంది, మేకా నీళ్ళు తాగుతుంది.

యిలా పోలికలు చూస్తున్నంతకాలమూ మా నాన్నగారు ఆశించినట్టే మురిసిపోయేవాడిని. మహాజీవన సౌభాగ్యమే సమస్త ప్రపంచమూ శాంతిగానూ సుఖంగానూ సాగిపోటానికి అవసరమయిన ఆదర్శమని నమ్మి మా తాతగారూ మా వంశమూ ఆ ఆదర్శంతో [illegible]వందుకు మైమరచిపోయేవాడిని.

కాని నాకు చూపువచ్చింది.—పులి ఆహారం మేక. మేక ఆహారం ఆకూఅలమూ. పులిని చూస్తే జనం పరుగెడతారు. మేకని చూస్తే వెంటపడతారు-యిలా భేదాలు కనబడటం వచ్చింది. దాంతో మా నాన్నగారు మురిసిపోయేవాటికి మురిసిపోలేకపోయాను. సహించేవాటిని సహించలేకపోయాను. పులినీ మేకనీ ఒకరేవులో నీళ్ళుతాగించటం గొప్పతనమెలా అవుతుందని ఎలా సాధ్యపడుతుందని ప్రశ్నించుకోకుండా ఉండలేకపోయాను. ఒకానొక ముహూర్తాన మా నాన్నగారిని ప్రశ్నించాను.

"నాన్నగారూ! నాన్నగారూ! తాతగారు గొప్పవారు కదండీ!"

"అవును!"

"వారు పులినీ మేకనీ ఒకేరేవున నీళ్ళు తాగించేవారు కదండీ!"

"అవును!"

"అది ఎలా సాధ్యపడిందండీ? [illegible] కార్యమెందుకవుతుందండీ?"

మా నాన్నగారు నవ్వారు. అది ఎదుటివాడి అజ్ఞానానికి సంతోషిస్తూ నవ్వే నవ్వుకాదు. ఎదుటివాడి విజ్ఞానాకాంక్షకి మురిసిపోతూ నవ్విన నవ్వు అది.

ఆ తర్వాత ఆయన వివరంగా చెప్పటం మొదలుపెట్టేరు. — రాముడు పేదవాడు. అతనొకరోజు రాజుగారి దగ్గరకు వెళ్లేడు.

"నువ్వెవరు?"

"నేను రాముణ్ణి."

"నువ్వెవరు? నీదేజాతి? నీదే కులము?"

"నేను రైతుని. నాది పాటుపడేజాతి. నాది పండించే కులం."

"నువ్వెవరు? నీకేం కావాలి?"

"నేనుపేదను! నాకు తట్టాబుట్టా కావాలి. తాడూ తంపరా కావాలి. పలుగూ పారా కావాలి. గొడ్డూగోదా కావాలి."

"నువ్వెవరు? నీకివన్నీ ఎందుకు?"

"నేను రాముడనే పేదరైతును. ఇవన్నీ యీ విశాలమైన భూమిని వరకట్టుకుందుకు! దున్నుకుందుకు! సాగుచేసుకుందుకు! పదిమందికీ అన్నం పెట్టుకుందుకు!"

"తట్టాబుట్టా అల్లే తవిటయ్యనడుగు!"

"అడిగాను."

"తాడూ తంపరా పేనే బ్రహ్మయ్యనడుగు!"

"అడిగాను"

"గొడ్డూగోదా కాసే గోపయ్య నడుగు!"

"అడిగాను."

"ఏమన్నారు?"

"అందరికీ అన్నం పెట్టే మారాజా! అందరికీ పనిచూపెట్టే మహారాజునే అడుగ' మన్నారు."

అప్పుడు ఆ రాజు ఆ రైతు విధేయతకు సంతోషించాడు. అన్ని వృత్తుల వాళ్ళూ తన అధికారానికి తలొగ్గుతున్నందుకు తృప్తి చెందాడు.

ఆ రైతు అవసరాలన్నీ చూసాడు రాజు.

"రైతన్నా! రైతన్నా! నేను బావులు తవ్విస్తాను. చెట్టులు నాటిస్తాను. సత్రాలు కట్టిస్తాను. బాటలు వేయిస్తాను. కోటలు నిర్మిస్తాను. దొంగల్నించి రక్షిస్తాను. క్రూరజంతువులను చేధిస్తాను. అందుకు నువ్వు నీ పంటలో నాకు వాటా పెట్టాలి. పన్నుకట్టాలి" అన్నాడు.

రాముడు తలవూపాడు.

రోజులు ఏళ్ళయాయి.

అడవులు ఊళ్ళయాయి.

రాజులు రాళ్ళయారు.

రైతులు బీళ్ళయారు!

"రైతుల్లారా! రైతుల్లారా!"

"రాజా! రాజా!"

"పరాయి దొరలు వచ్చారు. కప్పంకట్టాలి."

"రాజా! మా తాతలూ తాతలూ చెప్పారు. నువ్వు బావులు తవ్వించాలిట. చెట్లు నాటించాలట. బాటలు వేయించాలిట. సత్రాలు కట్టించాలిట. దొంగల్నించి రక్షించాలిట. క్రూరజంతువులను శిక్షించాలిట. మీ తాతలూ తాతలూ చేసారుట. నువ్వు మానేసావు. నీవుండే భవనాలు పెంచావు. నీవు ఉంచుకునే రాణులను హెచ్చించావు, నీకు కావలా కాసేందుకే యీ కోటలనీ, సైన్యాలనీ ఉంచావు. తవిడయ్యలనీ తాతయ్యలనీ బ్రహ్మయ్యలనీ గోపన్నలనీ నువ్వు చూడటంలేదు. రైతురాముళ్ళను నువ్వు కలియటం లేదు. నీ విలాసాలకే మేం కట్టేపన్ను చాలటంలేదు. కనక మీ తెల్లదొరల కప్పం కోసం మేం మరిన్ని పన్నులు కట్టలేం!"

"రైతా! రైతా! తక్కువవాడివయుండీ ఎక్కువ మాటలు ఆడుతున్నావు, పరాయి దొరలు వచ్చారు, భూమి కొలతలుచేసారు. సరిహద్దురాళ్ళు నాటారు. పుంజనీ నంజనీ ఎంచారు: నువ్వు కట్టాల్సిన పన్నుని హెచ్చించారు. తగ్గించారు, నిర్ణయించారు. యీ భూమంతా నాదన్నారు. నువ్వు నాదగ్గంకి కౌలుకి తీసుకున్నావన్నారు. దేన్ని ఏమనాలో ఏమువాలో ఏది ఎలా ఉండాలో నిర్వచించారు. నేనేంచేయాలో నువ్వు ఆలోచించరాదు: నేనేం చెప్పినా నువ్వు అతిక్రమించరాదు! కనక నువ్వు పన్నులు కట్టాలి!"

కొందరు విన్నారు. కొందరు దెబ్బలు తిని విన్నారు. కొందరు చావుదెబ్బలుతిని విన్నారు. చెట్టుకొకరై పోయారు.

అప్పుడు మీ తాతతాత అందరినీపిలిచాడు. కూకలేసాడు, కేకలేసాడు.

"మా తాతతాత నా విష్ణుః పృథ్వీపతి అన్నాడు. అది మీ తాతలూ తాతలూ అవునవునూ అన్నారు."

"విన్నాం!"

"రాజు విష్ణుమూర్తే గనక నలుగురి మంచీ చూడాలి. పదిమందినీ కాపాడాలి. అందరికీ అన్నం పెట్టాలి!"

"—అనే అనుకుంటున్నాం!"

"యిప్పుడు మనకూ, మన రాజులకూ మారాజు పరాయివాడు. ఆయన బహుదేశాలను ఏలుతున్నవాడు. పలు విధానాలను ఆకళింపు చేసుకున్నావాడు. అందుకే ఆయన విజ్ఞానాన్నీ, తన శక్తియుక్తులనూ మీతో పంచుకోవాలనుకుంటున్నాడు, ఆయన కట్టిస్తున్న వారధులు మీవి ఆయన వేస్తున్న రైళ్ళుమీవి. ఆయన తెస్తున్న యంత్రాలు మీవి: ఆయన నేర్పిస్తున్న

## పా రా హు షా ర్

శవాలు కదుల్తున్నాయ్
యుగాల దీర్ఘ నియంత సుషుప్తుల్ని ఛేదించి
శరీరాల నాదిగా పెంచుకున్న ముక్తికి ఆలోచనల్లోంచి
పొరలు పొరలుగా మేథ నణుస్తున్న దాస్య భావాల శిలాహృదయాలు చీల్చి
నిర్జీవ నాళాల చైతన్య రక్తాల్ని నింపుకుని
ఉద్రేకాల ఒరిపిళ్ళ కండల్పెంచుకుని
ఆవేశ కిరణాల కళ్ళని కాంతించుకుని
శవాలు లేస్తున్నాయ్
మతోన్మాదాల అనాది మేధాల్ని ఛిన్నించి
అనంత మౌఢ్య గాఢాంధకారాల్ని విలయించి
అంచెలంచెలుగా బధిరాంధుల్ని చేస్తున్న శిలా హస్తాలు ఛేదించి
ఆలోచనల టంచుల పరిధుల్ని దాటుకుని
మెదళ్ళ పొత్తిళ్ళలో కాంతి పుంజాలు దూసుకుని
ఆశయాల వేళ్ళ లక్ష్యాల్ని సంధించుకుని
శవాలు నిలబడుతున్నాయ్
సృష్ట్యాది రాజకీయ కుతంత్రాలపై ఉప్పెనలు కుప్పించి
నిరంత స్వార్థాల మొదళ్ళ బడబాగ్ని రగిలించి
అస్తవ్యస్త వ్యవస్థ నియంతల రూపైన కుదుళ్ళు కరిగించి
తుఫాను శాకిడుల విశ్వాసాల పెను ఊపిరాని
నిశ్చల లక్ష్యాల అగ్ని కణాలు పంచుకుని
మట్టి పొరలలో సజీవ అవగాహనల పునాదులూని
శవాలం కాదు మేం అని
జీవాలు దూకుతున్నాయ్
పిడికిళ్ళు బిగించి
పారా హుషార్....

ఖైరయ్య

చదువులు మీవి బుద్ధిగా ఉండేవాళ్ళకి ఆయన దోవచూపిస్తాడు! ఉద్యోగాలు యిస్తాడు. అందు వల్ల ఆయనతో మీరు సహకరించాలి. ఆయన పెట్టిన పద్ధతి అనుసరించాలి. వారికి ప్రతినిధిగా మన యీ రాజులని అంగీకరించాలి! ఆయన నిర్ణయించిన పన్ను వీరి ద్వారా చెల్లించాలి!"

జనం కిమ్మన లేదు! కమ్మన లేదు,

"చిన్న వీరయ్యలారా! దెబ్బ తిన్న దేవయ్యలారా! చావుదెబ్బ తిన్న చలమయ్య లారా! యిప్పుడు ఈ రాజు రాజుకాదు! మీ సేవకుడు" అన్నాడు.

రాజు లాంటివాడు సేవకు డయినందుకు జనాలు పొంగారు.

రాజులాంటివాడిని సేవకుడన్నందుకు రాజులు కృంగారు,

రాజుల్లాలా! రాజుల్లారా !"

"ఏమయ్యా !"

"రాజభోగాలనుభవిస్తున్న మిమ్మల్ని సేవకుడంటే అయిపోతారా? కర్రలు మీవి! బుర్రలు మావి! రెండు కలిపి వడితే [illegible] జేజేలు మనవి! తెల్లదొరల మెచ్చుకోలు మనవి!"

— దాంతో పులి ఒంగింది. మేక ఒంగింది.

యిలా రెంటినీ ఒకే రేవులో నీళ్ళు తాగించాడు మీ తాత తాత.

ఇలా అంతా సాఫీగా సజావుగా సాగిపోతూ ఉండగా....

ఓ రోజు ఓ షావుకారుకు కలవచ్చింది.

కల్లోకి అమ్మవారు కదలి వచ్చింది.

అమ్మవారి గుండెలు అదిరదిరి పడ్డాయి,

రెండు చేతులతోనూ బాదుకుంటుంటే పదాలు వెల్వడ్డాయి.

"నా కూనలు ! నా సంపద !"

"ఏమయింది తల్లీ ?"

"నా కూనలు బానిసలయిపోయారు! నా సంపద పరాయివాడు మోసుకుపోతున్నాడు. నువ్వు చదివిన చదువేమయింది? నువ్వు సంతరించుకున్న తెలివేమయింద? నీ రాజులు నిద్ర పోతుంటే నీ మెలకువ ఏమయింది? లేవయ్యా! నన్ను కాపాడవయ్యా! నా కన్నయ్యా!"

షావుకారుల్లో గుసగుసలు మొదలయ్యాయి.

షావుకారుల్లో విసవిసలు చెలరేగాయి!

షావుకారుల్లో బుసబుసలు కలిసి మెలిసి సాగాయి.

"సంపద తరలి పోతోంది తవిటయ్యా ! తాతయ్యా ! గోపయ్యా ! మన దత్తతలు మనని చేసుకోవటం లేదు. మన నేల మనని ఏలుకోనీటంలేదు ! మన నూలు మనం వడుక్కోనీటంలేదు! మనతిండి మనని తిననీటం లేదు! మన సంప్రదాయాలను మనం నిలబెట్టు కోనీటం లేదు," అన్నారు.

"మా తాడూ తంపరా పోలేదు దొరా!"

"మా పట్టాబుట్టా పోలేదు నల్లదొరా!"

"మా గొడ్లూ గోదా పలుగూ పారా పోలేదు! పోలేదు "

"మా కొచ్చిన నష్టం ఏవీ లేదు,"

జనం విన లేదు.

దేశదుస్థితిని కన లేదు.

సంపద దీపనిర్వాణగంధమును మూర్కొన లేదు.

అప్పుడు నల్లదొరలు ఆలోచించారు.

"మనకొక మధ్యవర్తి కావాలి"

"మననీ వాళ్ళనీ సమంగా చూచే సమవర్తి కావాలి"

అంతట మీ తాతకి కబురొచ్చింది.

"మధ్యవర్తీ! సమవర్తీ! సమస్తకళలకూ చక్రవర్తీ! సర్వ వేదాంతాలకూ భాష్యకర్తా! లేవయ్యా! లే! రావయ్యా! రా!"


"ఏందొరలూ! ఏం కావాలి?"

"నీ చల్లని చూపు కావాలి !"

"నీ తియ్యని మాట కావాలి !"

"ఎందుకు దొరలూ! వాటితో మీకిప్పుడేం పనిబడింది !"

"దేశమాత కనబడింది. నిగళబద్ధయై విల



—ఐడింది! రాజులు పట్టించుకోటంలేదని విసవిస
లాడింది! జనాన్ని పిచ్చలని చూపుతో య్యాని
మాటతో కూడగట్టాలి! తెల్ల దొరలన పాడల
గొట్టాలి! దేశం నుంచి వెడలగొట్టాలి! ందుకు
ఎవ్వ అర్థంయూగా మేలుకోవాలి! ష్మల్ని
అడుకోవాలి!"

"చిత్తం కొత్తదొరా!"

అంతట మీ తాత—

కొత్త ఖావాలకు పాత నామాలు —
పాత ఖావాలకు కొత్తనామాలు —
సన్యాసి వేషంతో మృదు మధుర వ ంతో-
జనం మధ్యకు దిగాడు.
జనం నాడి పట్టాడు.
జనం వేడి పసి గట్టాడు.
జనంకి ఉప్పందింది.

వాళ్ళ చేతికి రాయీ రప్పా అందక ముందే-నల్ల రాజుల్ని పిలిపించారు పరాయి దొరలు.

"దేశంలో కొత్త పులులు పుడుతున్నాయ్. మీ అధికారానికి, మా వ్యాపారానికి ఎసరెడుతున్నాయ్! జనాన్ని కూడగడుతున్నాయ్!"

"దేశ దేశాలు ఏలిన దొరా! మా విలాసాలనూ, కులాసాలనూ యిన్నాళ్ళూ కాపాడిన దొరా! మా బ్రతుకేమిటి?"

"పాలనలో వాటా ప్రకటిస్తాం! మీ పక్షానికి వాళ్ళ పక్షానికీ పోటీ ఏర్పాటు చేస్తాం! మేం మీ కొమ్ము కాస్తాం! మీరు మా కొమ్ము కాస్తారు!"

"మహాప్రభో! అలాగే కానివ్వండి!"

ఆ విధంగా పాలనాధికారం పంచబడింది.

నల్ల దొరలు మళ్ళా మీ తాతను కలిసారు. యిప్పుడేదయినా దారి చూపమని గుని సారు.

—అప్పుడు మీ తాత రాజులను కలిసాడు.

"తట్టా బుట్టా అల్లే తవిటయ్యలూ, తాడూ తంపరా పెనే తాతయ్యలూ పాతబడిపోయారు. వాళ్ళ మీద మీ అధికారాలను యిన్నాళ్ళూ కాపాడిన నీతులు చెల్లిపోయాయి. వందలాది తవిటయ్యలనూ వేలాది తాతయ్యలనూ ఒక చోట చేరుస్తున్నారు. వాళ్ళు సృష్టించే వస్తువులను నేరుగా రైతు రాముళ్ళకు అందకుండా చేస్తున్నారు. రైతు రాముళ్ళ పంట ఫలాలను వీళ్ళకు అందకుండా చూస్తున్నారు. వాళ్ళనీ వీళ్ళనీ తమ మీద ఆధారపడే పరిస్థితులు కల్పిస్తున్నారు. జనం మీద అధికారాలను నిలిపి వుంచే కొత్త రీతులను పుట్టిస్తున్నారు. మీరు నల్ల

దొరలతో కలిస్తేనే నిలుస్తారు! మీరు కొత్త పద్ధతులు గ్రహిస్తేనే బలుస్తారు! పరాయి దొరలను వెడలగొడితేనే గెలుస్తారు!"

కొందరు విన్నారు.

కొందరు చూసి కలుస్తామన్నారు!

కొందరు కలిసి చూస్తామన్నారు!

అలా కొత్త, పాత పులులకు సయోధ్య కుదిర్చాడు మీ తాత, పరాయి దొరలు చిన్న మెత్తు దెబ్బ తినకుండా తరలిపోయారు.

అప్పుడు మీ తాత జనాలకు ఉపదేశించాడు

"వాళ్లు పులులే అయినా మీ సంపదకు కాపలా కుక్కలు. మీ కోసం శాస్త్ర విజ్ఞానం పెంచుతారు. మీ కోసం ఆనకట్టలు కడతారు మీ కోసం కొత్త కొత్త రకాల గుడులు కడతారు. మీకు భుక్తి చూపెడతారు! భక్తి చూపెడతారు! ముక్తి చూపెడతారు."

"మాకు విముక్తి మాత్రం చూపెట్టరు" ఎవరో అరిచారు.

వాడిని సమాజ ద్రోహి అన్నాడు మీ తాత వాడిని తన్నటం దేశభక్తి అనీ అన్నాడు.

పులులన్నింటినీ సమావేశపరిచాడు.

"మీరంతా నాకు సమానులే! సులువు కోసం మిమ్మల్ని రెండుగా విడదీస్తున్నాను ఈ పులులకి కంచీ లిస్తున్నాను. ఈ పులులకి సంచీ లిస్తున్నాను. ఒకరి రంగంలోకి ఒకరు పోవద్దు! ఎవరి రంగంలో వారే పోటీ పడండి వీళ్ళ కంచీలతో వాళ్ళ సంచీలు పెరగాలి వాళ్ల సంచీలతో మీకు కంచీలు అమరాలి! ఈ పరస్పర సహకారంతోనే మీరు ఆటలాడాలి! చట్టాలు చెయ్యాలి! మీలో మీకు ఎన్ని పోటీలున్నా జనాన్ని కూడగట్టేవాడిని వదలొద్దు మీరంతా యిలా బతికితేనే నా పేరు నిలుస్తుంది! నా దారి గెలుస్తుంది! అంతా సమానలేనన్న పరమ సత్యం దైవమై భాసిస్తుంది!"

ఆవిధంగా పులులు వాటిలో అవి కలహించుకుంటున్నట్లు కనిపిస్తూ, రకరకాల ముఖాలు ధరిస్తూ, దేశం మీద మేతకు పడ్డాయి!

ఆ విధంగా పులినీ మేకనీ ఒకే తాటన కట్టివేసాడు మీ తాత. ఒకే రేవులో నీరు తాగించాడు. ఆయన వంతు సమవర్తిత్వం ఆయన నెరవేర్చాడు.

కొన్నాళ్ళకు–

తాతయ్య మనవడూ తవిటయ్య మనవడూ బ్రహ్మయ్య మనవడూ గోపయ్య మనవడూ ఓనాడు కలుసుకున్నారు లోపలి కి పోతున్న కడుపుల్ని తడుముకున్నారు. పేగులు అరుస్తున్న అరుపుల్ని విన్నారు.యిలా అయితే ఎన్నాళ్లుంటామనుకున్నారు. మనది ఒకే మాటా ఒకే బాటా అన్నారు. చేతులెత్తారు. రొమ్ము విరిచారు. నడుం కట్టారు. రోడ్డు పట్టారు.

అప్పుడు నాకు కబురు వచ్చింది,

"యిదేంటీ అరాచకత్వం....?"

"ఇదేంటి పిచ్చిగోల"

"యిదేంటి అశాంతి! యిదేంటిహింస"

అన్నారు దొరలు.

నేను నవ్వాను. జనాలవైపు నడిచాను,

తవిటయ్యా! తాతయ్యా! బంగారుగుడ్లు పెట్టే బాతును ఒకేమారు చంపకండయ్యా! తిండి చాలని మీకు మీ సమస్య ఎటువంటిదో ?ండి చాలనివాళ్ళకు వాళ్ళ కష్టమూ అంతటిదేనయ్యా! మీ కష్టాలు చాటుకోటానికి మీకొక నోరుయిస్తాం! ఒకరి కష్టాల నొకరు చర్చిద్దాం! పరిష్కారం సాధిద్దాం!"

జనం విన్నారు. జిందాబాద్ అన్నారు.

దొరలు యిదేంటిదేంటన్నారు! సమాద్రోహుల సమానవాదంలోకి జారిపోతున్నావా అన్నారు.

నేను వాళ్ళ వీపులు దువ్వాను· అరిచినపుడు కాస్తంత బిచ్చం వెయ్యమన్నాను. దానే్న చట్టం చెయ్యమన్నాను. అరిచినవాళ్ళ సంఖ్య పెంచెయ్యమన్నాను. సమానవాదులకన్న మిన్నగా సమానవాదం కుయ్యమన్నాను. సమానవాదులని పక్కకి తొయ్యమన్నాను. లొంగిన వాళ్ళ భుజాలమీద చెయ్యి వెయ్యమన్నాను. లొంగని వాళ్ళను తొలగించెయ్యమన్నాను.

దొరలూ విన్నారు!

ఆ విధంగా పనిచేసే జనాన్ని ఒకచోట నిలిపాం! పని చేయించుకునే పులులను బేరాలకు మలిపాం! బేరాలే మనుగడగా మలిచాం!

ఇటు పులులు గుర్రుమితే మేకల్ని చూపాం అటు మేకలు వెంట దరిమితె పులులనుచూపాం మనకి అందరూ సమానులే! అందరూ సుఖంగా వుండాలి! అందుకే పులులనీ మేకలనీ మెడలు వంచి ఒకేరేవులో నీరు తాగిస్తున్నాం!

అంటూ మా నాన్నగారు ఓ శుభముహూర్తాన వివరించారు. సర్వమూ బ్రహ్మమయమేఅన్న బ్రహ్మ యంత్రం మళ్ళీమళ్ళీ ఉపదేశించారు.

అయితే నాకు ఆ మంత్రం పట్టుబడలేదు.

ఇదంతా న్యాయంగా కనిపించలేదు. యిలా బతకడానికి నా మనసు సహకరించలేదు. నాకు సమవర్తిగా ఉండటం నచ్చలేదు.

ఈ అన్యాయాన్ని వివరిస్తూ జనం మధ్యకు నడిచాను.

దేన్నయినా నడిపించగలనన్న నమ్మకంతో సరిచెయ్యాలన్న నిశ్చయంతో, మునుముందుకు నడిచాను.

తవిటయ్యా తాతయ్య గోపయ్యా నా రాకతో వెలుతురువేపు పెడతారనుకున్నాను. నా వెనకే నిలబడతారనుకున్నాను. నే చెప్పిన విధంగా కలబడతారనుకున్నాను.

వాళ్ళ చెవులు వాళ్ళు కొరుక్కున్నారు. వాళ్ళ కనలు వాళ్ళు కలుపుకున్నారు! వాళ్ల భాషలో వాళ్ళు అనుకున్నారు. నావేపు చూసి చూసి జాలితో అన్నారు.

"మా బాధవేరు! గాథవేరు మా అవసరాలు వేరు! మా కట్టువేరు! పట్టువేరు! మా నాయకులను మేం తయారుచేసుకుంటాం! దొరకేది విషమయినా అమృతమయినా మేమే పంచుకుంటాం! మీ నాయకత్వం మా కవసరంలేదు!"

అంటూ జనంముందుకు మునుముందుకు నడిచారు. వాళ్ళవేగం వాళ్ళ దిశ నాకు అంతలేదు పడుతూ లేస్తూ ఆగుతూ సాగుతూ, వాళ్ళ వెనకనయినా చోటు దొరికిందని, వాళ్ళలో కలిసిపోటానికి పడవటం మొదలెట్టాను.

అలా నా తరంతో సమవర్తి సమసిపోడం మొదలయింది.

